# భద్రాద్రి న్యూస్

తెలుగు దినపత్రిక

ఆదివారం । డిసెంబర్ 22 । 2024 ఖమ్మం-భద్రాద్రి కొత్తగూడెం పేజీలు : 5




# అక్కడ ఇసుక బాలేదు

## మట్టి వస్తోంది.. లారీలు రావద్దంటూ మేసేజ్



- ఫైల్ ఫోటో

కొంప ముంచిన లారీ ఓనర్స్ అసోసియేషన్

- వివాదాస్పదంగా పట్టా భూమిలో ఇసుక తవ్వకాలు
- బోరు నరసాపురం లోగుట్టు వెలుగులోకి
- తేలు కుట్టిన దొంగల్లా అధికారులు
- ఇసుక లేకున్నా అనుమతులు ఇచ్చిన అవినీతిపరులు
- తలలు పట్టుకుంటున్న కాంట్రాక్టర్
- దొడ్డిదారి మార్గాల వైపు అన్వేషణ
- ఇసుకతో పాటు మట్టి వస్తుందని తెలిసినా ఆన్లైన్ పెడుతున్నారు
- తోడు దొంగల్లా మారిన బినామీలు అధికారులు

నివాస్ బట్టు

టిఎస్ఎండిసి లోని ఓ అవినీతి తిమింగలం బరితెగింపు.. వ్యవహారాలకు తెగబడుతుంది. ఇసుక రీచ్‌ల కేటాయింపుల విషయంలో ఆర్థికపరమైన ప్రయోజనాలు జోడించిన ఆ అవినీతి అధికారి తన ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ పోతున్నాడు.. డబ్బు కోసం నానా గడ్డి కరుస్తారని చెప్పుకునే సందర్భానికి నిలువెత్తు సాక్ష్యం లా నిలిచే అవినీతి అధికారి ఇసుకే లేని ర్యాంపులను కూడా నిర్భయంగా నడిపించేస్తున్నారు.

ములుగు జిల్లాలో కేవలం అవినీతి పాలన మాత్రమే నడుస్తుంది.. ఇసుక మాఫియా కనుసన్నలలో వాళ్ళ కాళ్ళ కింద చెప్పుల మాదిరిగా విధులు నిర్వహించే కొందరు అవినీతి అధికారుల కారణంగా జిల్లాలో అక్రమాల తంతు పరాకాష్టకు చేరుకుంది. ములుగు జిల్లాలోని మంగపేట మండలంలో పట్టా భూములకు సంబంధించిన ఇసుక తవ్వకాల వ్యవహారాలన్నీ తప్పుడు దారిలోనే సాగుతున్నాయి.

మిగతా.. 2



ప్రభుత్వ పథకాల్లో

## మీ వాటా- మీ కోటా

- క్రిస్టియన్లకు సర్కారులో సముచిత స్థానం
- అన్ని మతాలకు సమాన ఆదరణ
- క్రిస్మస్ ఉత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన

2

# సింగరేణి బొగ్గు రవాణాకు పూర్తి సహకారం

- డిమాండ్ మేరకు రేకులను అందుబాటులో ఉంచేలా చర్యలు
- సింగరేణి సీఎండీ ఎన్. బలరాం నాయక్‌కు దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ హామీ

**కొత్తగూడెం సింగరేణి ,డిసెంబర్ 21( భద్రాద్రి న్యూస్):-** రానున్న రోజుల్లో థర్మల్ కేంద్రాల్లో బొగ్గు డిమాండ్ పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో బొగ్గు రవాణా సాఫీగా సాగేందుకు ఇకపై రోజుకు కనీసం 40 రేకులను అందుబాటులో ఉంచాలని సింగరేణి సీఎండీ శ్రీ ఎన్.బలరామ్ దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ ను కోరారు. దీనిపై దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ సానుకూలంగా స్పందించారు. రైల్ నిలయంలో ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ.. సింగరేణితో ఇంధన సరఫరా ఒప్పందం ఉన్న థర్మల్ కేంద్రాలకు తగినంత బొగ్గును సరఫరా చేయడం కోసం రోజుకు 40 రేకుల అవసరం ఉందన్నారు. దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ స్పందిస్తూ దేశ ఇంధన అవసరాలను తీర్చడంలో



సింగరేణి, దక్షిణ మధ్య రైల్వే ఎన్నో ఏళ్లుగా సమన్వయంతో సేవలు అందిస్తున్నాయని, ఇకపైనా డిమాండ్ మేరకు రేకులను పెంచడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో సింగరేణి జీఎం(మార్కెటింగ్) రవి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అక్కడ ఇసుక బాలేదు

**మొదటి పేజీ తరువాయి...**




మంగపేట మండలంలోని బోరు నర్సాపురంలో పట్టా భూముల్లో ఇసుక తవ్వకాలకు సంబంధించి ఇచ్చిన అనుమతులు పూర్తిస్థాయిలో అవినీతిమయంగా కనిపిస్తున్నాయి. అక్కడ పట్టా భూములల్లో ఇసుకే లేకున్నా ఉన్నట్లుగా సర్వేలు చేసి అనుమతులు ఇచ్చిన అవినీతి అధికారులు చేసిన తప్పును కప్పిపుచ్చుకునేందుకు మళ్లీ తప్పులు చేస్తున్నారు.. ఇసుకే లేని పట్టా భూముల నుండి ఇక తవ్వకాలకు సంబంధించిన ఆన్లైన్ ప్రక్రియను నిరంతరం సాగిస్తున్న టి ఎస్ ఎం డి సి అధికారులు ఈ తప్పుడు తతంగం కోసం మళ్లీ భారీగా ముడుపులు తీసుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి

### - బోరు నరసాపురం అడ్డదారి తంతు వెలుగులోకి

మంగపేట మండలంలోని నరసాపురంలో పట్టా భూముల మాటల అడ్డదారితతంగం అమలు చేసేందుకు ఇసుక బినామీలు రంగం సిద్ధం చేసుకున్నారనే విషయాన్ని భద్రాద్రి న్యూస్ ఇప్పటికే వెలుగులోకి తెచ్చింది.. ఇసుకే లేని చోట అనుమతులు ఇచ్చిన అధికారులు అవినీతిని బహిర్గతం చేసింది. పట్టా భూముల్లో ఇసుకలేదని మట్టి వచ్చే అవకాశాలు ఉన్నాయని భద్రాద్రి న్యూస్ లో స్పష్టమైన కథనం వచ్చింది.. అయినా సరే ఇసుక మాఫియా నుండి ముందస్తుగానే ముడుపులు జేబులో వేసుకున్న టి ఎస్ ఎం డి సి అవినీతి తిమింగలం తన బరితెగింపు చర్యలో భాగంగా ఆన్లైన్ లో పెట్టేశారు.. ఇసుక కోసం లారీలు వచ్చినప్పటికీ అక్కడ వెలుగు చూసిన అవినీతి బాగోతాన్ని లారీల యాజమాన్యం కనిపెట్టేసింది..

### - ఇసుక కాదు.. మట్టి కూడా వస్తుంది

బోరు నరసాపురంలో పట్టా భూమికి సంబంధించి ఇసుక తవ్వకాలు కోసం టిఎస్ఎండిసి ఆన్లైన్ ప్రక్రియ కొనసాగించిన నేపద్యంలో ఇసుక కోసం వచ్చిన లారీ డ్రైవర్లు కం గుతిన్నారు.. ఆ పట్టా భూములు ఇసుక బదులు మట్టి కూడా వస్తుండడంతో తీవ్ర అసంతృప్తికి గురైన లారీ డ్రైవర్లు వెంటనే లారీ ఓనర్స్ అసోసియేషన్ వాట్సాప్ గ్రూపులో ఈ విషయాన్ని పోస్ట్ చేశారు.. బోరు నరసాపురం పట్టా భూముల్లో నాణ్యమైన ఇసుక లేనట్లుగా మట్టి వస్తున్నట్లుగా వచ్చిన పోస్టుతో ఆ పట్టా ర్యాంపుకు లారీలు పెద్దగా రానప్పటికీ ఆన్లైన్ ప్రక్రియను అధికారులు కొనసాగిస్తూనే ఉన్నారు.. అక్కడ ఇసుకే లేని విషయం తెలిసి కూడా అనుమతులు ఇచ్చిన అదికారులు మట్టి వస్తుందంటూ జరుగుతున్న ప్రచారం నేపథ్యంలో కూడా మాఫియా వైపే ఉంటూ ఇంకా ఆన్లైన్ పెడుతూఉండడం అనేక అనుమానాలకు తావిస్తోంది.

# ప్రభుత్వ పథకాల్లో మీ వాటా- మీ కోటా



**హైదరాబాద్, డిసెంబరు 21(భద్రాద్రి న్యూస్):** క్రైస్తవ సమాజానికి తెలంగాణ ప్రభుత్వంలో సముచిత స్థానం కల్పిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. కాంగ్రెస్ కమిటీలోలనూ ప్రాధాన్యం ఇస్తామని హామీ ఇచ్చారు. లాల్ బహదూర్ స్టేడియంలో శనివారం రాత్రి జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముందుగా చిన్నారులకు క్రిస్మస్ కానుకలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ సమాజంలోని దళిత క్రిస్టియన్ల అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామన్నారు. ఇందిరమ్మ ఇళ్లతో సహ ప్రతి ప్రభుత్వ పథకంలో మీ వాటా–మీ కోటా ఉంటుందని హామీ ఇచ్చారు. పార్టీలో చురుకైన క్రిస్టియన్ కార్యకర్తలకు ప్రాధాన్యం ఇవ్వాలని సభకు హాజరైన పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు సూచించారు. విద్యా,వైద్య రంగాల్లో క్రిస్టియన్ సంస్థలు చేస్తున్న సేవలను గుర్తు చేశారు. సంక్రాంతి తర్వాత ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు ప్రక్రియ మొదలవుతుందని, ఇందులో నిరుపేద దళితులు, దళిత క్రిస్టియన్లకు లబ్ధి కలుగుతుందని చెప్పారు. సర్వమతాలు సమానంగా ఉండాలని తాను కోరుకుంటానని, ఏ మతాన్ని ఆచరించినా, విశ్వసించినా పూర్తి రక్షణ కల్పిస్తామని ప్రకటించారు. మతాల మధ్య చిచ్చు రేపితే సహించేది లేదని హెచ్చరించారు. తెలంగాణలోని చారిత్రాత్మక చర్చిల అభివృద్ధి పునర్మిణానికి తగినంత నిధులు కేటాయిస్తామని అన్నారు. డిసెంబర్ నెల 'మిరాకిల్ మంత్' అని, ఏసు ప్రభువు జన్మించిన మాసం, సోనియా గాంధీ పుట్టిన నెల, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ ప్రారంభించిన నెల అని వివరించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# త్రివేణి పాఠశాలలో మాథ్స్ ఎగ్జిబిషన్







**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 21 (భద్రాద్రి న్యూస్):-**
ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో మ్యాథ్స్ ఎగ్జిబిషన్ జరిగింది. డిసెంబర్ 22వ తేదీన జాతీయ గణిత శాస్త్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని త్రివేణి పాఠశాలలో జరుగుతున్న మ్యాథ్స్ ఫెస్ట్ లో భాగంగా శనివారం మ్యాథ్స్ ఎగ్జిబిషన్ నిర్వహించడం జరిగింది. ఈ ఎగ్జిబిషన్లో విద్యార్థినీ విద్యార్థులు తయారుచేసిన అనేక రకాలైన వర్కింగ్ మోడల్స్ ని ప్రదర్శించారు పైథాగరస్ సిద్ధాంతాన్ని వివరిస్తూ, వర్గములను వర్గమూలాలను, ఘన దీర్ఘ సమీకరణాల యొక్క మూలాలు వివరణలతో కూడిన వివిధ రకాలైన వర్కింగ్ మోడల్స్ ను విద్యార్థిని విద్యార్థులు తయారుచేసి ప్రదర్శించడం జరిగింది. 350 పైగా విద్యార్థులు ఈ గణిత శాస్త్ర ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కృష్ణవేణి కళాశాల గణిత శాస్త్ర అధ్యాపకులు రాంబాబు, నవీన్ న్యాయ నిర్ణీతలుగా వ్యవహరించి విద్యార్థులు చేసిన ప్రాజెక్టులపై పలు సూచనలు చేశారు. ఈ ప్రదర్శనలో గెలుపొందిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న త్రివేణి పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి గణిత శాస్త్రం అన్ని శాస్త్రాలకు మూలమని విద్యార్థుల్లోని సృజనాత్మక శక్తిని వెలికి తీసే అద్భుతమైన శాస్త్రమని కొనియాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ త్రివేణిలో విద్యార్థుల సృజనాత్మక ప్రతిభకు, ఎల్లప్పుడూ పదును పెడుతూనే ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు ,పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ ,పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తఫా ,అశోక్, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ , ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గీతాంజలి లో ఘనంగా గణిత దినోత్సవం





**ఖమ్మం ప్రతినిధి ,డిసెంబర్ 21 (భద్రాద్రి న్యూస్):** ఖమ్మం పట్టణంలోని శ్రీనివాస్ నగర్ లోని గీతాంజలి విద్యానికేతన్ లో ప్రఖ్యాత గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పాఠశాల కరస్పాండెంట్ టీవీ అప్పారావు, డైరెక్టర్లు టి పద్మ, టి అరుణ్ లు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ రకాల గణిత నమూనాలను ప్రదర్శించి పాఠశాల విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు ఉపాధ్యాయుల నిరవధిక సమ్మె కు

# ఉపాధ్యాయ సంఘాలు మద్దతు

**భద్రాచలం, డిసెంబర్ 21( భద్రాద్రి న్యూస్):-**

గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయుల సమస్యలపై రెండవ రోజు నిర్వహించిన నిరవాదిక సమ్మెలో భాగంగా ప్రధాన సమస్యలైనా..

రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న 2100 మంది ఏదైనా ఆశ్రమ పాఠశాల కాంట్రాక్టు రెసిడెన్షియల్ ఉపాధ్యాయులకు మినిమం టైం స్కేల్ వర్తింపచేయాలి, 61 సంవత్సరాలతో కూడిన ఉద్యోగ భద్రత కల్పించాలి, ప్రతినెల గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలను చెల్లించాలి ,అర్హత కలిగిన వారిని రెగ్యులరైజేషన్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెకు మద్దతుగా వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు టి పి ఆర్ టి యు వ్యవస్థాపకులు టిపిపిఎస్సి అధికార ప్రతినిధి గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, జాక్టో ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్, టి పి ఆర్ టి యు రాష్ట్ర అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి, జిల్లా అధ్యక్ష ప్రధాన కా ం ్ య ద ్ ం ్ ు ్ల ల ం వెంకటేశ్వర్లు,రవి,, టి పి టి ఎఫ్ మాస పత్రిక సంపాదకులు మునిగడప రామాచారి, జిల్లా ప్రధాన కార్యదర్శి బి రాజు గిరిజన సంక్షేమ శాఖ గెజిటెడ్ హెడ్మాస్టర్ అసోసియేషన్ రాష్ట్ర సభ్యులు రామారావు, బద్రు, నరసింహారావు, రవి యూటీఎఫ్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు, బహుజన పార్టీ జిల్లా అధ్యక్షులు ,వివిధ కుల సంఘాల నాయకులు ఉద్యోగ సంఘాల నాయకులు మద్దతు తెలిపారు.








# ఈనెల 24న బీసీ కులాల ఐక్యవేదిక కార్యాలయం ప్రారంభం





**భద్రాద్రి కొత్తగూడెం, డిసెంబర్ 21( భద్రాద్రి న్యూస్):-**

ఈనెల 24న మంగళవారం బిసి కులాల ఐక్యవేదిక జిల్లా కార్యాలయం కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ నందు ప్రారంభిస్తున్నట్టు బిసి మేధావుల ఫోరం నాయకులు తెలిపారు. శనివారం కొత్తగూడెంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... గత 80 సంవత్సరాలుగా స్వాతంత్ర భారత దేశ అభివృద్ధికి సర్వసంపదలు సృష్టించి పెడుతున్న బీసీలు సామాజిక ఆర్థికంగా రాజకీయంగా అన్ని రంగాలలో అనుచివేయబడ్డారని ,రాయితీలకే పరిమితమై రాజ్యాధికారానికి దూరమైన ప్రజాస్వామ్య రాజ్యాంగ ఫలాలు అందక ఆత్మ గౌరవాన్ని దూరంగా బతుకుతున్నారన్నారు. అన్ని పాలక పార్టీలు బీసీలను మోసం చేస్తున్నందువల్ల బీసీలందరూ ఏకమై తమ న్యాయమైన హక్కులు సాధనకై ఉద్యమించాలని కోరారు. అందుకోసం కావలసిన చైతన్యాన్ని పొందుటకు కార్యాలయాన్ని ప్రారంభించుకొని సదస్సు నిర్వహించాలని అన్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిసి మేధావుల ఫోరం వ్యవస్థాపకులు చిరంజీవులు, ఢిల్లీ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ ఇనుకొండ తిరుమలరావు, సీనియర్ జర్నలిస్టు ,బీసీ సమాజ్ వ్యవస్థాపకులు సంఘం సూర్యరావు,తెలంగాణ జన సమితి రాష్ట్ర కార్యదర్శి మల్లెల రామనాథం,తదితరులు పాల్గొంటారని తెలిపారు. బిసి కులాల వారందరూ బాధ్యతగా పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు. ఈ సమావేశం లో బొడ్డుపల్లి సత్యనారాయణ, మిట్టపల్లి సాంబయ్య ,తూము శ్రీనివాస్ ,పితాని సత్యనారాయణ ,నాజర్, మహమ్మద్ ,కాసోజు రామాచారి ,వల్లాల రాయమల్లు ,కాట గాని శ్రీనివాస్, పల్లపు లక్ష్మణ్, సైదుబాబు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణికి ఎనర్షియా అవార్డు ప్రదానం



**కొత్తగూడెం సింగరేణి, డిసెంబరు 21(భద్రాద్రిన్యూస్ ):-**



సింగరేణి సంస్థ కు జాతీయస్థాయి లో అత్యుత్తమ పర్యావరణహిత మైనింగ్ సోలార్ ఉత్పాదక సంస్థగా ప్రతిష్టాత్మక ఎనర్షియా అవార్డును శుక్రవారం రాత్రి విశాఖపట్నంలో బహూకరించారు. ఎనర్షియా 17వ పర్యావరణ మైనింగ్ మరియు సాంప్రదాయేతర ఇంధన వనరుల జాతీయస్థాయిలో ఇండియాస్ బెస్ట్ అండ్ మోస్ట్ సస్టైనబుల్ కోల్ మైనింగ్ అండ్ ఆపరేషన్ విత్ రెన్యువబుల్ ఎనర్జీ అనే అవార్డును కేంద్ర ఎలక్ట్రిసిటీ అథారిటీ ఛైర్మన్ ఘన్ శ్యామ్ ప్రసాద్ నుండి సింగరేణి సంస్థ సీఎండీ తరఫున డైరెక్టర్ ఇ అండ్ ఎం. శ్రీ డి సత్యనారాయణ రావు, జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్ ఎస్ డి.ఎం సుభాని స్వీకరించారు. శనివారం ఉదయం హైదరాబాద్ సింగరేణి భవన్ లో జీఎం (కో ఆర్డినేషన్) ఎస్ డి ఎం సుభాని ఈ అవార్డును సంస్థ ఛైర్మన్ మరియు ఎండి ఎన్ ఎన్ బలరామ్ కు అందజేశారు. ఈ సందర్భంగా సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ... రామగుండంలో 500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ ప్లాంట్ ఏర్పాటు కు సిద్ధం కావడం, భారీ జలాశయాల్లో ఫ్లోటింగ్ సోలార్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తుండటం, కార్బన్ డై యాక్సైడ్ నుంచి మిథనాలు తయారీ, భారీగా మొక్కల పెంపకం వంటి కార్యక్రమాలకు గుర్తింపు లభించిందన్నారు. జాతీయస్థాయిలో ఈ అవార్డు రావడం ఎంతో స్ఫూర్తిని కలిగిస్తుందని, ఇక ముందు కూడా సింగరేణి సంస్థ పర్యావరణహిత మైనింగ్ ను మరింతగా పెంపొందిస్తూ సోలార్ విద్యుత్తు కూడా పెద్ద ఎత్తున ఉత్పత్తి చేయనున్నట్లు తెలిపారు.

## వైరా నియోజకవర్గ మున్సిపాలిటీ అభివృద్ధికి 100 కోట్ల బడ్జెట్ మంజూరు



**వైరా, డిసెంబర్ 21, (భద్రాద్రి న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ శనివారం హైదరాబాదులో కలవడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. టీజీ అసెంబ్లీ కార్యాలయం హైదరాబాదు నందు సీఎం ఏసీలో కలిపి వైరానియోజకవర్గంలో తన అభివృద్ధి పనుల గురించి వివరిస్తూ ఇటీవల కాలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైరాలో రైతు సదస్సు బహిరంగ సభలో, వైరా మున్సిపాలిటీ అభివృద్ధి పనులను గురించి చెప్పడం జరిగింది. ఇచ్చిన మాట ప్రకారం వైరా మున్సిపాలిటీ అభివృద్ధి పనులకు 100 కోట్లకు ప్రతిపాదనను పంపించమని చెప్పినారు. 100 కోట్ల అభివృద్ధి పనుల జాబితాను ముఖ్యమంత్రి ఎ నుముల రేవంత్ రెడ్డికి అందిస్తూ త్వరగా నిధులు మంజూరు చేయాలని అన్ని విధాల వైరు నియోజకవర్గాన్ని అగరగాముగా నిలబెట్టాలని మున్సిపాలిటీ అభివృద్ధికి పొరపాటు మంజూరు చేస్తున్నందుకు వారిని ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

## పాల్వంచ త్రివేణి పాఠశాలలో ఘనంగా జరుపుకున్న గణిత శాస్త్ర దినోత్సవం




**పాల్వంచ, డిసెంబర్21 (భద్రాద్రి న్యూస్):** స్థానిక పాల్వంచ పట్టణంలోని దమ్మపేట సెంటర్లో గల త్రివేణి పాఠశాలలో గణిత శాస్త్ర దినోత్సవమును అత్యంత ఉత్సహంగా జరుపుకున్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ జి. నేతాజీ ఆధ్వర్యంలో పాఠశాల ప్రాంగణాన్ని పాఠశాలలో గణితమును బోధించే ఉపాధ్యాయులు అయినటువంటి గంగాధర్ , ప్రభాకర్ , రామకృష్ణ , సృజన మరియు వాణి అత్యంత సుందరంగా గణిత శాస్త్ర నమూనాలతో శనివారం అలంకరించారు. శ్రీనివాస రామానుజన్ చిత్రపటమును ఏర్పాటు చేసిన తర్వాత ముఖ్య అతిథిగా విచ్చేసిన పాఠశాల సి ఆర్ ఓ కె. మురళి కృష్ణ రామానుజన్ చిత్రపటానికి పూలమాలంకరణ చేసి ఘనంగా అంజలి ఘటించారు. తరువాత పాఠశాలలోని గణిత ఉపాధ్యాయులు అందరూ పూలతో గణ నివాళి అర్పించారు. తరువాత పాఠశాలలో విద్యార్థులందరికీ విజ్ఞాన ప్రశ్నావళి,చిత్రలేఖనం మరియు గణిత నమూనా సంబంధ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేసారు. అనంతరం పాఠశాలలో గణిత శాస్త్రమును బోధించే ఉపాధ్యాయులకు గణ సన్మానం చేసారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మరియు సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళి కృష్ణ , గణిత శాస్త్ర ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేయగా ఈ కార్యక్రమాలలో పాఠశాల కిడ్స్ ఇంచార్జ్ శ్రీమతి జి. కవిత క్యాంపస్ ఇంచార్జ్ సురేష్ , ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# సింగరేణి దినోత్సవ వేడుకలు జయప్రదం చేయండి

**- సీఎం వెల్ఫేర్ అండ్ ఆర్ సి కె శ్రీనివాసరావు**







**కొత్తగూడెం సింగరేణి, డిసెంబర్ 21 (భద్రాద్రి న్యూస్):-** సింగరేణి దినోత్సవ వేడుకలు-2024 కి సింగరేణీయులు,వారి కుటుంబ సభ్యులు , పట్టణ పరిసర ప్రాంత ప్రజలందరుపాల్గొని ఆనందించాలని జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్సి కే.శ్రీనివాస రావు అన్నారు. శనివారం సింగరేణి హెడ్ ఆఫీస్ నందు ఏర్పాటు చేసిన విలేకరు సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... దక్షిణభారత దేశ ఇంధన వనరుల అవసరాలను తీరుస్తూ 136 సంవత్సరాల ఘన చరిత్ర కలిగి తెలంగాణ రాష్ట్రాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తూ లక్షలాది కుటుంబాలకు జీవనోపాధిని కల్పిస్తూ సంక్షేమ కార్యక్రమాల్లో తలమానికంగా నిలిచిన మన సింగరేణి సంస్థ ఆవిర్భావ దినోత్సవ ప్రధాన వేడుకలను డిసెంబర్ 23 వ తేదీన కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో అంగరంగ వైభవంగా జరుపనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా మన సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్ హాజరైతారని, ఈ వేడుకలలో పాల్గొనే ప్రముఖ సినీ, టీవి కళాకారుల ప్రదర్శనల గోడ పత్రికను ఈ రోజు సింగరేణి ప్రధాన కార్యాలయ హెచ్ఆర్డి కాన్ఫరెన్స్ హాల్ నందు జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్సి కే.శ్రీనివాస రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్సి కే.శ్రీనివాస రావు మాట్లాడుతూ... సింగరేణి దినోత్సవ వేడుకలలో సింగరేణీయులు వారికుటుంబ సభ్యులు పట్టణ పరిసర ప్రాంత వాసులు అందరూ పాల్గొని ఆనందించి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమములో జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్సి కే.శ్రీనివాస రావు, డిజిఎం(పర్సనల్) ఐఆర్ వింగ్ కే.అజయ్ కుమార్, డీజీఎం (పర్సనల్) వెల్ఫేర్ జి.రాజేంద్ర ప్రసాద్, డివై.పిఎం జి.కె.కిరణ్ కుమార్, కమ్యూనికేషన్ ఆఫీసర్ టి.శ్రీనివాస రావు, వెల్ఫేర్ పిఏ కె.వరప్రసాద రావు, స్పోర్ట్స్ సూపర్ వైజర్లు ఎం సి.పోస్నెట్, సేవా కో-ఆర్డినేటర్ ఇజాజ్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం శ్రీనివాసనగర్ రెజొనెన్స్ పాఠశాలలో
# గణిత దినోత్సవ సంబురాలు




**ఖమ్మం ప్రతినిధి ,డిసెంబర్ 21 (భద్రాద్రి న్యూస్):** ఖమ్మం శ్రీనివాసనగర్లో గల రెజొనెన్స్ పాఠశాలలో గణిత దినోత్సవాన్ని చాలా ఘనంగా నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులందరూ ఎంతో ఉత్సాహంగా వారి యొక్క ప్రతిభతో ఎంతో చక్కటి మ్యాథ్స్ ప్రాజెక్ట్ వర్క్స్ చేసుకుని తీసుకువచ్చి ప్రదర్శించారు. వారికున్న మక్కువ అందరిని ఎంతో ఆనందం కలిగించింది. పాఠశాలలోని ప్రతీ విద్యార్థి గణితానికి సంబంధించిన ప్రాజెక్టులు చేసి తీసుకువచ్చారు. అందమైన రంగులతో ఎంతో శోభాయమానంగా రెజొనెన్స్ పాఠశాలను తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల డైరెక్టర్ ఆర్.వి. నాగేంద్రకుమార్ , నీలిమా పాఠశాలకు విచ్చేశారు. విద్యార్థినీ విద్యార్థుల ప్రతిభ కనపరచిన ప్రాజెక్టులను తిలకించి, అన్నిటినీ పరిశీలించి గణితానికి సంబంధించిన చార్ట్స్, వారు తయారు చేసిన బాక్సు, రకరకాల ఆకృతులు ఎంతో ముచ్చటగా ఉన్నాయని, విద్యార్థులకు ఇంత చక్కటి అవగాహన, మక్కువ గణితంపై ఉండటం గమనించి విద్యార్థులందరితో చక్కగా మాట్లాడి వారికున్న ప్రతిభను గురించి మంచి సందేశాన్ని అందించారు. పాఠశాల డైరెక్టర్ ఆర్.వి. నాగేంద్రకుమార్ విద్యార్థులందరితో పురాతన కాలం నుంచి ఆర్యభట్ట, మహావీరుడు వంటి గణిత శాస్త్రంలో గణనీయమైన కృషి చేసిన అనేక మంది పండితులు ఉన్నారు. మన భారతదేశంలో ఆర్యభట్ట, భాస్కరాచార్యులు తరువాత అంతటి మేధావిగా చెప్పుకోదగ్గ పేరు ఒకటుంది అంటే ఆయనే శ్రీనివాస రామానుజన్సున్నాను కనిపెట్టి ప్రపం గణిత శాస్త్రానికి భారతీయులు అద్భుత కానుకను అందించారు అని రామానుజన్ గురించి పాఠశాల డైరెక్టర్ ఆర్.వి. నాగేంద్రకుమార్ , నీలిమా ఎంతో చక్కటి సందేశాన్ని విద్యార్థినీ, విద్యార్థులందరికీ అందించారు. తరువాత పిల్లలు ప్రదర్శనలో ఉంచిన వారు ఎంతో కష్టపడి మక్కువతో తయారు చేసిన ప్రాజెక్టులను సందర్శించారు. విద్యార్థులందరూ ఆ కార్యక్రమంలో అడిగిన వాటికి ఎంతో చక్కగా స్పందించి, ప్రతిభ కనబరిచి, అన్నిటికీ సమాధానమిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులచే అన్ని చేయించి, ప్రదర్శించి ఎంతో చక్కటి కార్యక్రమాన్ని చేయించటం జరిగింది.

# ఈనెల 29 న హైదరాబాద్లో జరిగే బ్రాహ్మణ సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

**- గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు రామావజ్జల రవికుమార్ శర్మ**



**భద్రాచలం, డిసెంబర్ 21( భద్రాద్రి న్యూస్):** తెలంగాణముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఐటీ మంత్రి దుద్గిళ్ళ శ్రీధర్ బాబు ముఖ్య అతిథులుగా హాజరవుతు డిసెంబర్ 29 ఆదివారం హైదరాబాద్ రవీంద్ర భారతిలో జరుగు చున్న తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామావజ్జల. రవికుమార్ విజ్ఞప్తి చేశారు. శనివారం భద్రాచలంలో జరిగిన బ్రాహ్మణ సమావేశంలో రవికుమార్ ప్రసంగిస్తూ బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి, పురోహితులు, అర్చకులు, వంట బ్రాహ్మణులు, ధూప దీప నైవేద్యం అర్చకులు, ఇతర వృత్తులలో పనిచేస్తున్న బ్రాహ్మణుల స్థితిగతులు వారి సంక్షేమం గురించి, ప్రభుత్వ సంక్షేమపథకాలు వీరికి అందే విధంగా తీసుకోవలసిన చర్యల గురించి ఈ సమావేశంలో చర్చించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందని తెలిపారు. బ్రాహ్మణ కార్పొ రేషన్కు ప్రతి సంవత్సరం 100 కోట్ల రూపాయలు కేటాయిస్తు ఆ నిధులు అత్యధిక శాతం బ్రాహ్మణులకు అందే విధంగా పథకాలు రూపొందించి ప్రభుత్వానికి అందజేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగాప్రభుత్వ నామినేటెడ్ పదవుల పంపిణీలో బ్రాహ్మణులకు అధిక ప్రాధాన్యం లభించే విధంగా కృషి చేయాలని బ్రాహ్మణ శ్రేయోభిలాషి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకు కి విజ్ఞప్తి చేయడం జరుగుతుందని బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామావజ్జల. రవికుమార్ పేర్కొన్నారు ఈ విషయంలో భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు సహాయం తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర కమిటీ ఆఫీస్ బ్యారర్స్ ఆర్. వి.శ్రీనివాస్ శర్మ, సౌమిత్రి. శేషాచార్యులు, ఆర్.కళ్యాణ్ రామ్ శర్మ, కె .రఘురాం, కంజర్ల.జగన్,నంబులా ద్రాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుత సహజీవనమే క్రిస్మస్ సందేశం

**- మాదిగ జేఏసీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి సిద్దెల తిరుమలరావు**

**- బాపూజీ నగర్ లో ఘనంగా సెమీ క్రిస్టమస్ వేడుకలు**



**మణుగూరు, డిసెంబర్ 21( భద్రాద్రి న్యూస్) :** శాంతియుత సహజీవనమే క్రిస్మస్ సందేశమని, మాదిగ జేఏసీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి సిద్దెల తిరుమలరావుఅన్నారు. శనివారం బాపూజీ నగర్ లోని ఆయన స్వగృహంలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. క్రీస్తు జనన సన్నిదేశాన్ని చాటే, పశువుల పాక ఆయన జన్మించినట్లు చాటిననక్షత్రం తో పాటు రంగురంగుల విద్యుద్దీపాలను ఏర్పాటు చేశారు.ముందుగా క్రిస్మస్ పర్వదినం సందర్భంగా క్రైస్తవులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ వేడుకలను పురస్కరించు కొని దేవుని కుమారునిజన్మదినం లోక రక్షకునికి ఆత్మీయ స్వాగతం పలికారు. పశువుల పాకలో బాల ఏసు కీర్తనలు నిర్వహించారు. పరిశుద్ధ గ్రంథము బైబిల్ వాక్యాల గ్రంథ పఠనం చేసారు . ఏసు ప్రభువును కొలుస్తూ భక్తులు ఆలాపించిన దైవభక్తి గీతాలు, కీర్తనలు అలరించాయి. ఈ సందర్భంగా పాస్టర్లు డేవిడ్ , ఇసాక్, పరంజ్యోతి, గ్రేస్ మిషన్ స్కూల్ ఇన్చార్జి పుల్లారావు, శిరీష, సామెల్ ఏసుక్రీస్తు జన్మదిన విశిష్టతను వివరించారు. అనంతరం తిరుమలరావు మాట్లాడుతూ..ఏసుక్రీస్తు విశ్వ మానవాళికి జ్ఞానము, సూక్తులతో మంచి మార్గాన్ని ప్రబోధించాడని, ప్రపంచానికి శాంతి, ప్రేమ పూర్వక జీవన మార్గాన్ని ఉపదే శించాడన్నారు. మనుషుల్లో దేవుడిగా జన్మించి మానవత్వపు పరిణామాలను విశ్వవ్యాప్తం చేశాడన్నారు.నిన్ను వలె నీ పొరుగువారినిప్రేమించాలంటూ ప్రేమ తత్వాన్ని లోకానికి పరిచయం చేసి సర్వమానవాళినీ పాపం నుంచి విముక్తి కల్పించడానికి శిలువపై తననుతానుఆర్పించుకున్న దైవ కుమారుడు ఏసుక్రీస్తు అని తెలిపారు. లోకరక్షకునిగా ఆందరికీ సత్య మార్గాన్ని ప్రబోధించిన ఆయన జన్మదినంగా ఆచరించే క్రిస్మస్ వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఏ మతం అయినా విశ్వ శాంతినే కోరుతుందన్నారు.శాంతియుత సహజీవనమే క్రిస్మస్ సందేశం కాగా, సకల జనులూ సంయమనంతో కలిసిమెలిసి ఉండాలన్న క్రీస్తు బోధనలు మానవాళికి ఆచరణీయమన్నారు. ఈ సందేశ కర్య క్రమంలో దైవ సెవకులు నేహాన్య, ఆనంద్, బోయిల్ల రమణయ్య, చేపల మడుగు అంజయ్య, గం గాధర్ మహారాజు, పి. రాజు, కే. వేణు తో పాటు అనేక మంది క్రీస్తు ప్రభోదకులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**అన్నపురెడ్డిపల్లి, డిసెంబర్ 21 ( భద్రాద్రి న్యూస్):-**
అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ నందు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచుకొని జన్మదిన వేడుకలను జరిపారు ....
ఈ కార్యక్రమంలో పరంకుశ రాజా గుడిమెట్ల రమేష్, చేపూరి బాస్కర్, మరకట్ల లాలు, వీరబోయిన నాగేశ్వరావు, చల్లా రమేష్, ఇనపనూరి రాంబాబు, జమలయ్య, వి చెన్నారావు, చల్లరంబాబి, షేక్ మస్తాన్, మందపాటి అయ్యప్ప రెడ్డి, లకవత్ కృష్ణ, శివాజీ, శివ, శ్రీను, నరసింహారావు, ప్రసాద్, భనవత్ భీముడు, అన్నపురెడ్డిపల్లి మండల జగన్ అన్న అభిమానులు మరియు దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అభిమానులు పాల్గొన్నారు..

# బాలురా ఆశ్రమ పాఠశాల మరియు కళాశాలను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్





**అన్నపురెడ్డిపల్లి,డిసెంబర్ 21. (భద్రాద్రి న్యూస్):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి లో తరగతి గదులను,హాస్టల్ గదులను మరియు వంటశాలను తనిఖీ చేసి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ అన్నపురెడ్డిపల్లి లోని సాంఘిక,సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలను మరియు కళాశాలను ఆకస్మిక తనిఖీలు చేయడం జరిగింది.ముందుగా తరగతి గదులకు వెళ్లి అక్కడ ఉపాధ్యాయుల బోధనా విధానాన్ని పరిశీలించి,విద్యార్థులను వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.అనంతరం విద్యార్థుల అందరితో సమావేశమయ్యారు.హాస్టల్లో ఉంటూ



చదువుకునే విద్యార్థులు కష్టపడి చదువుకొని తమ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో మెలుగుతూ ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా విని ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయికి చేరేలా మెలగాలని తెలియజేశారు.మన తల్లిదండ్రులను చదువు చెప్పే గురువులను జీవితంలో ఏ స్థాయికి చేరినా మరువకూడదని తెలిపారు.చదువుతోపాటు క్రీడలలో కూడా రాణించాలని సూచించారు.సినిమాలలో చూపించే మంచిని మాత్రమే తీసుకొని ఆ మార్గంగా స్పూర్తిని పొందాలని,హీరో లాగా నిజజీవితంలో ఫీలయ్యి చెడు మార్గంలో నడిస్తే చివరికి జీరో అవుతారని అన్నారు.అనంతరం వంటశాలను స్టోర్ రూమ్ మరియు డైనింగ్ హాలును పరిశీలించి అక్కడి అధికారులకు పలు సూచనలు చేశారు.తెలంగాణ ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న కొత్త మెనూ అమలు గురించి అడిగి తెలుసుకున్నారు.అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజన కార్యక్రమంలో పాల్గొని వారితో కలిసి విందులో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు,జూలూరుపాడు సిఐ ఇంద్రసేనారెడ్డి, అన్నపు రెడ్డిపల్లి ఎస్సై చంద్రశేఖర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుడైన శివకృష్ణ ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

**- మండల తహసిల్దార్ సిహెచ్ సుధాకర్**





**కామేపల్లి,డిసెంబర్ 21 (భద్రాద్రి న్యూస్):** కామేపల్లి మండల కేంద్రానికి చెందిన దివ్యాంగుడైన పూజల శివకృష్ణ జంతు శాస్త్రంలో పి హెచ్ డి పట్టా సాధించారు దీనితో పాటు మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని తద్వారా అందరికీ మార్గదర్శకుడు కావాలని మండల తాసిల్దార్ అన్నారు శనివారం మండల కేంద్రంలో కామేపల్లి గ్రంథాలయం శాఖవారు ఇటీవల ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో బయాలజీలో డాక్టరేట్ సాధించిన పూజల శివకృష్ణను గ్రంధాల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా వచ్చిన తాసిల్దార్ సిహెచ్ సుధాకర్ మాట్లాడుతూ పేదరికంలో ఉంటూ దివ్యాంగుడైన ప్పటికీ కుటుంబ సభ్యులు ఉపాధ్యాయులుస్థానికుల ప్రోత్సాహంతో అన్నిటినీ అధిగమించి తాను అనుకున్న లక్ష్యాన్ని సాధించటం ఎంతో అభినందనీయమని అలాగే మునుముందు కూడా తను అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని సూచించారు ఈ కార్యక్రమంలో కామేపల్లి మండల గ్రంథాలయ శాఖ లైబ్రరియన్ లలిత కుమారి జర్నలిస్ట్ సామాజికవేత్త చిరుమల రమేష్ గ్రామస్తులు పోలూరి రామచంద్రయ్య దీవెల నరసింహారావు సాంబశివరావు అళ్ల రాము తదితరులు పాల్గొన్నారు అభినందించారు

# ఘనంగా వై. ఎస్ జగన్మోహన్ రెడ్డి ‘52 వ జన్మదినోత్సవ వేడుకలు



## - జన్మదిన వేడుకలు నిర్వహించిన ఎటపాక వై.ఎస్. ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ



అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం, సీతాపురం, నందిగామ లలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి 52 వ జన్మదినోత్సవ వేడుకలు వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ప్రజాప్రతినిధులు కార్యకర్తలు నాయకులు, ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ముందుగా సీతాపురం, నందిగామ గ్రామాలలోవై.యస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాల వద్ద కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంచడం జరిగింది. అనంతరం స్థానిక నందిగామ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు పెన్నులు పంచిపెట్టడం తో పాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మంత్రి ప్రగాఢ నరసింహారావు,మండల అధ్యక్షులు తానికొండ శ్రీనివాస్ ,మాట్లాడుతూ...జనరంజకమైన పాలన తో జన హృదయాలను గెలుచుకున్నా జననేత జగన్మోహన్ రెడ్డి అని ప్రజా సంక్షేమ పాలన విషయంలో మహానేత వై.ఎస్.ఆర్ కంటే పది అడుగులు ముందుకు వేసి భారత దేశంలో మునుపు ఎన్నడూ లేని విధంగా నవరత్నాలు ద్వార సంక్షేమ పథకాలను తీసుకువచ్చి పేద వారి జీవన చిత్రం మార్చడానికి వాలంటీర్ సచివాలయ వ్యవస్థలను ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకి ఉపాధి కల్పించి, విద్య వైద్య రంగాలకు పెద్దపీట వేసి రైతాంగానికి భరోసా ఇచ్చి ఆంధ్ర రాష్ట్ర ముఖచిత్రాన్ని మార్చివేసి ప్రభుత్వ పాలనలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిన ఘనత జగన్మోహన్ రెడ్డి ది అని అన్నారు.. అంతేకాక మండల కమిటీ సభ్యులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న లేకున్నా ప్రజాక్షేత్రంలో ప్రజలతోనే తమ పయనమని వారి సమస్యల పట్ల పోరాటానికి సిద్ధం అని గడిచిన ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి నియోజకవర్గంలోని మంచి మెజారిటీ ఇచ్చిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కార్యదర్శి, ప్రశాంత్, రాష్ట్ర నాయకులు కొవ్వూరి రాంబాబు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి పసుపులేటి లక్ష్మణరావు, జిల్లా నాయకులు మాదిరెడ్డి కృష్ణబాబు, రాష్ట్ర కమిటీ సభ్యులు రంబాల నాగేశ్వరరావు,గొల్లపల్లి శివ బాబు నియోజకవర్గ సోషల్ మీడియా సహాయ కన్వీనర్ గోడపర్తి సత్య ప్రకాష్ (చిన్ని) నందిగామ సర్పంచ్ ఇంగిలపు బేబీ, గోమ్ము కొత్తగూడెం సర్పంచ్ పండ కామేశ్వరరావు, మోసం కన్నా రైతు విభాగం నాయకులు గొడపర్తి చిన్న నాగయ్య, చిలకాల.నరసింహారావు, కడియాల శేషగిరి,మాణికాల బాలకృష్ణ, చుక్క అప్పల రెడ్డి, యువజన నాయకులు ముదిగొండ వినయ్ అల్లాడి పాపారావు ,యలం సంతోష్, మేకల రాము,పులుసు కొండలరావు, మోదుగు ప్రసాంత్,మోదుగు ముత్యాలు, నక్కరికంటి సంతోష్, పాలకుర్తి సుందరరావు, గొడపర్తి కృష్ణార్జున రావు,గజ్జల వెంకటరమణ, బుద్ధ కామేష్, పుప్పాల శ్రీను, పులిపాటి ప్రసాద్, గోళ్ళ వెంకట్రావు, చిరంజీవి జయలక్ష్మి, కుమారి,సంపత్ రామారావు,లక్ష్మి ల తో పాటు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు జగన్మోహన్ రెడ్డి అభిమానులు స్థానికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తమిళనాడు కాంచి క్షేత్రంలో భగవన్నామ సంకీర్తన



**కామేపల్లి,డిసెంబర్ 21(భద్రాద్రి న్యూస్):**



శ్రీ అవధూతేంద్ర భక్తమండలి ఆధ్వర్యంలో తమిళనాడులోని కాంచీపురం క్షేత్రంలోని శ్రీశ్రీశ్రీ విజయేంద్ర సరస్వతి స్వామి పీఠం నందు హరే రామ నామ సంకీర్తన సప్తాహం శనివారం నుండి ప్రారంభమైనాయి స్థానిక పక్క మండల ఆధ్వర్యంలో అయోధ్య మధురామాయ కాశీ కాంచి అవంతిక ద్వారావతి చేయవా సప్తాయిచే మోక్షదాయక అను సప్త మోక్షపురులలో హరే రామ నామ సంకీర్తన చేసేందుకు భక్తమండలి పూనుకుంది దీనిలో భాగంగా ద్వారక మధుర హరిద్వార్ ఉజ్జయినిలలో సప్తహాలు పూర్తి చేసుకొని నేడు అష్టాదశ శక్తి పీఠాల్లో ఒకటైన కంచి క్షేత్రం లో శంకరమఠం నందు హరే రామ సప్తాహం ప్రారంభించారు ఇలాంటి మహత్తర కార్యక్రమంలో సుమారు 60 మందికి పైగా భక్త మండల సభ్యులు పాల్గొనటం గ్రామస్తులు చేసుకున్న పుణ్యం గా భావిస్తున్నారు ఈ కార్యక్రమంలో భక్త మండలి అధ్యక్షులు గోట్టుపర్తి శివాజీ మాతాజీ కేశగాని నాగేష్ జక్కుల మనోజ్ తో పాటు అనేకమంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సర్వజ్ఞలో ఘనంగా గణిత దినోత్సవం



## - భారతీయ గణిత మేధావి శ్రీనివాసరామానుజన్



**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 22 (భద్రాద్రి న్యూస్):-**

ఖమ్మం, వి.డి.వోస్ కాలనీలోని స్థానిక సర్వజ్ఞ పాఠశాలలో ఘనంగా శ్రీనివాసరామానుజన్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా పాఠశాల డైరెక్టర్స్ రిబ్బన్ కట్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తదుపరి శ్రీనివాసరామానుజన్ చిత్రపటానికి పూలమాలను వేసి ఆయనకు నివాళులు అర్పించారు. దీనిలో భాగంగా విద్యార్థులకు మాథ్స్ టాలెంట్ టెస్ట్, మాథ్స్ ఎక్స్పో, క్విజ్, గణిత శాస్త్రానికి సంబంధించిన నమూనాలను ప్రదర్శించారు. వీటికి సంబంధించిన పోటీలను నిర్వహించి, విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. డైరెక్టర్ నీలిమా గారు మాట్లాడుతూ గణిత శాస్త్రం సకల శాస్త్రాలన్నింటికి తలమానికమని, చదువులకు, పరీక్షలకే కాకుండా నిత్య జీవితంలో గణితం యొక్క



ప్రాముఖ్యత ఎంతో ఉందని రామానుజన్ గారి 137వ జయంతి వేడుకలను పురస్కరించుకొని 1729 సంఖ్య ప్రాధాన్యతను మరియు ఆయనకు గణితంలో గల సామర్థ్యాలను గురించి విద్యార్థులకు వివరించడం జరిగింది. 1729=(1)’ం(12)’=ం(9)’ం (10) ఇలా రాయగల అత్యంత చిన్న సంఖ్యను గురించి కూడా విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. అంతేకాకుండా గణితం ఎందుకు అంత ప్రాముఖ్యమైంది అంటే రోజు వారి జీవితంలో మొదలయ్యే ప్రతి పనిలో, టైమ్ మేనేజ్మెంట్ లో, ఆర్థిక విషయాలలో, మెదడుకు వ్యాయామం కలిగించడంలో, సమస్యా పరిష్కార నైపుణ్యంలో ఇలా ప్రతి విషయాలలో గణితం చాలా ప్రాముఖ్యమైనది అని వివరించారు. డైరెక్టర్ ఆర్.వి. నాగేంద్రకుమార్ మాట్లాడుతూ శ్రీనివాసరామనుజన్ లో అసాధారణంగా దాగి ఉన్న అంతర్ దృష్టి, అతణ్ణి ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రవేత్తగా నిలబెట్టింది. ఏ గణిత సూత్రాన్ని నిరూపణాలు లేకుండా ఆయన ఆవిష్కరించలేదు. గణిత సూత్రాలు, ప్రవచనాలు, సిద్ధాంతాలు, నంబర్ థీ రమ్స్, మొదలైన గణిత సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం శ్రీనివాస రామానుజన్ పేర తపాల బిళ్ళను విడుదల చేసిందని తెలిపారు. అయన జన్మించిన డిసెంబర్ 22వ తేదీని జాతీయ గణిత దినోత్సవముగా నిర్ణయించింది. మన నిత్య జీవితంలో గణితం యొక్క ప్రాముఖ్యత అనంతమైనది. గణితం మన జీవితంలో ఒక భాగమైంది. గణితం గురించి తెలియకుండానే ప్రతి చోట గణితం యొక్క ఉపయోగం ఉంటుందని, ప్రతి వస్తువును మనం లెక్కించకుండా ఉపయోగించడం అనేది జరగదు. ప్రపంచం గణితం చుట్టూనే తిరుగుతుంది. గణితం లేకుండా మన జీవితాలను ఊహించుకోవడం అనేది “ఓడ ఉన్న ప్రయాణం లేని నావ లాంటిది” అని విద్యార్థులకు వివరించారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ఆర్.వి. నాగేంద్రకుమార్, నీలిమా పాల్గొని విద్యార్థులు గణితశాస్త్రం పట్ల అభిరుచిని పెంపొందించుకొని వివిధ రకాల జ్ఞాన పరీక్షలలో పాల్గొని వారి యొక్క ప్రతిభా పాటవాలను పెంపొందించుకోవాలని వారు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమాలలో పాఠశాల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాలయ ఉపాధ్యాయేతర బృందం పాల్గొన్నారు.

# స్మార్ట్ కిడ్జ్ పాఠశాల లో బాల సైంటిస్టుల ఇన్ స్పైర్ -2024

**- వెల్లివిరిసిన చిన్నారుల సృజనాత్మకత...**

**- అణువు నుంచి అంతరిక్షం దాకా ఎగ్జిబిట్స్ ప్రదర్శన..**

**- ముఖ్య అతిథిగా హాజరైన**

**డి ఎం అండ్ హెచ్ ఒ కళావతి బాయి**





**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 21( భద్రాద్రి న్యూస్):** స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శనివారం విద్యార్థులు ఏర్పాటు చేసిన ఇన్ స్పైర్ 2024... చిన్నారుల మేధస్సును చాటి చెప్పింది. సృజనాత్మకతతో అణువు నుంచి అంతరిక్షం దాకా 200 పైగా ఎగ్జిబిట్స్ ఇన్స్పైర్లో ప్రదర్శించారు. అంతరిక్ష యానం, పర్యావరణ పరిరక్షణ, సోలార్ ఎనర్జీ, ఆహారము, రవాణా రంగం, సౌర కుటుంబం, వాతావరణ మార్పులు, దేవాలయాలు, మానవ శారీరక వ్యవస్థ, అంతర్భాగాలు, వ్యవసాయం, తదితర అంశాలలో విద్యార్థులు పలు రకాల ఎగ్జిబిట్స్ రూపొందించి ప్రదర్శించారు. ఈ ఇన్ స్పైర్ ఎక్స్ పోలో ముఖ్యంగా చిన్నారి లౌక్య కోల్ మైన్స్ ఎగ్జిబిట్ ను, అభయ్ కృష్ణ హైడ్రాలిక్ బ్రిడ్జ్, కీర్తన అయోధ్య రామ మందిరం ఎగ్జిబిట్ ను, మనీష్ శాటిలైట్ కమ్యూనికేషన్ వ్యవస్థను, నిరూప ఆర్టిఫిషియల్ ఇంటిలిజెంట్ వ్యవస్థను, ఆద్య హెరిటేజ్ ఆఫ్ హైదరాబాద్, ప్రణీత వాయు కాలుష్యం ఎగ్జిబిట్ ను, దియా ట్రాన్స్ పోర్ట్ వ్యవస్థను, ఉత్కర్ష్ సోలార్ వ్యవస్థను, దీపక్ లేయర్స్ అండ్ సాయిల్స్, మోక్షిత్ కృష్ణ స్టేట్ అండ్ క్యాపిటల్స్ ఎగ్జిబిట్ ను, దక్ష్ స్మార్ట్ సిటీస్, హేయన్ష్ స్మార్ట్ విలేజెస్ ఎగ్జిబిట్స్ , ప్రజ్ఞ గ్యాస్ లీకేజీ ప్రాజెక్టు,దిత్య శివన్య క్లైమేట్ చేంజ్ వ్యవస్థ ను ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. పాఠశాల విద్యార్థులు ఏర్పాటుచేసిన ఎగ్జిబిట్స్ అందరినీ అబ్బురపరిచాయి, ఎల్కేజీ, యూకేజీ చిన్నారుల నుండి మొదలుకొని ఐదో తరగతి విద్యార్థుల వరకు ప్రదర్శించిన సైన్స్ నమూనాలను విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై సందర్శించి విద్యార్థులను ప్రశంసించారు. తొలుత పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య అధ్యక్షతన జరిగిన ఇన్ స్పైర్ 2024 ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డి ఎం అండ్ హెచ్ ఒ కళావతి బాయి

హాజరై మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగి ఉన్న సజనాత్మకతను వెలికితీయడానికి ఈ ఎక్స్ పోలు దోహదపడతాయన్నారు, ఈ ఎక్స్ పోలో విద్యార్థులు అన్ని రకాల వైజ్ఞానిక అంశాలలో నమూనాలను తయారుచేసి వారి మేధస్సును తెలియజేశారని తెలిపారు. చిరుప్రాయం నుంచి విద్యార్థులకు స్ఫూర్తినిచ్చేల ఇన్ స్పైర్ కార్యక్రమాన్ని నిర్వహించిన పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్దడం హర్షనీయమన్నారు.

పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ.. తమ పాఠశాలలో విద్యార్థులను చదువుతోపాటు క్రీడ సాంస్కృతిక, వైజ్ఞానికా ఒలంపియాడ్ ,మహనీయుల పర్వదినాలు, స్కూల్ డే ఇన్ స్పైర్ లతో, విద్యార్థులను నిత్యం ప్రోత్సహిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మోతరపు శ్రావణి సుధాకర్, పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య , పాఠశాల ప్రిన్సిపల్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విశిష్ట సేవలకు చిరునామా వాసవి క్లబ్ కపుల్స్ మహబూబాబాద్

**- జమాల్లపల్లి ప్రభుత్వ పాఠశాలలో**

**ఘనంగా సరస్వతి విగ్రహావిష్కరణ**





**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 21 (భద్రాద్రి న్యూస్):-**
సమాజంలో విశిష్ట సేవలకు వైద్య విద్య రంగాలలో అభ్యున్నతి కొరకు వాసవి క్లబ్ కపుల్స్ సేవలు మరువలేనివి అని జమల పెల్లి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సమ్మెట వెంకటేశ్వర్లు అన్నారు .వాసవి క్లబ్ కపుల్స్ మహబూబాబాద్ వారి ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ పాఠశాలలో సరస్వతి విగ్రహావిష్కరణ చేయగా కార్యక్రమానికి ముఖ్య అతిథి వాసవియన్ గోల్డెన్ స్టార్ కె సి జి ఎఫ్ మాల యోగేశ్వరరావు ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ హాజరు కాగా మొదట సరస్వతి విగ్రహ శిలాఫలకాన్ని , విగ్రహాన్ని మాల యోగేశ్వరరావు విద్యార్థిని విద్యార్థుల కర్తల ధ్వనుల మధ్య ఆవిష్కరణ చేశారు ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి అధ్యక్షులు ఈగ శ్రీనివాస్ అధ్యక్షత వహించగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్య అతిథి మాల యోగేశ్వరరావు ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ గడచిన కొన్ని సంవత్సరాల నుండి వాసవి క్లబ్ కపుల్స్ మహబూబాబాద్ వారి ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేసినట్లు ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థిని విద్యార్థులు అందరూ కష్టపడి పదికి పది జీపీఏ సాధించాలని




ఆయన అన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ తల్లిదండ్రుల మరియు ఉపాధ్యాయుల కలలు నెరవేర్చాలని వేదాలలో కూడా గురువుకు ఎనలేని ప్రాముఖ్యత ఇచ్చినట్లు గురు బ్రహ్మ గురు విష్ణు గురు గురుదేవో మహేశ్వర అని బ్రహ్మ విష్ణు మహేశ్వరుడు లాంటి దేవుళ్లందరినీ గురువులలో చూసుకోవాలని వారి జీవితం మొత్తం విద్యార్థి భవిష్యత్తుకే త్యాగం చేస్తారని ఉపాధ్యాయుల గురించి ఆయన విద్యార్థిని విద్యార్థులకు వర్ణించారు. అలాగే ప్రధానోపాధ్యాయులు సమ్మెట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఇలా సరస్వతి మాత విగ్రహం ఏర్పాటు చేయడం అభినందించాల్సిన విషయమని ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం చే కెసిజిఎఫ్ మాల యోగేశ్వరరావు ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ కపుల్స్ సెక్రటరీ జంగాల సదాశివుడు ,వాసవియన్ గోల్డెన్ స్టార్ కె సి జి ఎఫ్ బోల్లం శ్రీనివాస్, వాసవియన్ కపుల్ కే సి జి ఎఫ్ గోల్డెన్ స్టార్ వల్లాల రమేష్, నాళ్ళ వేణుగోపాల్, జంగాల విజయ్ ,తల్లడ అంబరీష, శ్రీధర్, పల్లపుతుల లక్ష్మీనారాయణ, వేమిశెట్టి అంబరీష,పెనుగొండ నలిన్ ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ ప్రభావతి ,స్థానిక వార్డు కౌన్సిలర్ బండి ఇందిరా, వెంకన్న ,హాస్టల్, వెల్ఫేర్ ఆఫీసర్ యాకూబ్ అలీ , ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు , జంగాల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ వాటర్ పైపులైన్ నీటిని విడుదల చేసిన కార్పొరేటర్



**ఖమ్మం ప్రతినిధి,**
**డిసెంబర్ 21 (భద్రాద్రి న్యూస్):-**
19వ డివిజన్ సిపిఐ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ దగ్గర ఉండి శనివారం డివిజన్ లోని బోనకల్ మెయిన్ రోడ్డు నందు కొత్తగా వేసిన మిషన్ భగీరథ వాటర్ పైప్ లైన్ నీటిని విడుదల చేసి కార్పొరేటర్ దగ్గరుండి వాటర్ చెక్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో లైన్మెన్ ప్రభాకర్, సూపర్వైజర్ రవి, ఆపరేటర్ రామకృష్ణ, పాషా, బాల, శివరాం, మరియు తదితరులు పాల్గొన్నారు.

# రెజొనెన్స్ శ్రీనగర్ స్కూల్‌లో "నేషనల్ మ్యాథ్స్ డే" వేడుకలు




**ఖమ్మం ప్రతినిధి ,డిసెంబర్ 21 (భద్రాద్రి న్యూస్):**

స్థానిక శ్రీనగర్‌కాలనీలోని రెజొనెన్స్ స్కూల్‌లో ప్రపంచమంతటితో జయహో భారత్ అనిపించిన ప్రపంచ గణిత మేధావి, గణిత మార్గదర్శి, భారత ముద్దు బిడ్డ శ్రీనివాస రామానుజన్ జన్మదినం సంధర్భంగా జరుపుకొనే జాతీయ గణిత దినోత్సవ వేడుకలలో భాగంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించినారు. ఈ సంధర్భంగా స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు పాల్గోని మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులకు శ్రీనివాస రామానుజన్ యొక్క గొప్పతనాన్ని, వారి పరిశోధనలను తెలియజేస్తూ, వారి అపారమైన మేధస్సుతో భారతదేశపు కీర్తిని ప్రపంచ గణిత శిఖరాలపై ఎగరవేసిన మహా గణిత మేధావి అని శ్రీనివాస రామానుజన్ అతి పేద కుటుంబంలో జన్మించి గణితంలో ఎన్నో పరిశోధనలు చేసి 32 సంవత్సరాల వయస్సులోనే ప్రపంచ గణిత మేధావిగా ఉన్నతమైన వ్యక్తిగా ఎదిగారని చెబుతూ, రెజొనెన్స్ శ్రీనగర్‌లో గణితం పట్ల అభిరుచిని, ఆసక్తిని పెంపొందిస్తూ నూతన ఆవిష్కరణల వైపు విద్యార్థులను సిద్ధం చేస్తున్నామని తెలియజేస్తూ మ్యాథ్స్ ఇష్టంగా నేర్చుకుని పట్టు సాధించడం వలన ఇతర సబ్జెక్టులను తేలికగా నేర్చుకుంటూ కొత్త ఆవిష్కరణలు చేయుటకు మరియు పిల్లల అభివృద్ధికి ఎలా



దోహదపడుతుందో చెప్పి వారిని ఉత్సాహ పరచడం జరిగినది. విద్యార్థులకు మరియు మ్యాథ్స్ ఉపాధ్యాయ బృందానికి మ్యాథ్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. స్కూల్ ఆవరణంలో విద్యార్థులు గణిత ప్రాజెక్టులు, మోడల్స్, చార్ట్స్, ఫజిల్స్ ప్రదర్శనకు పెట్టడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా గణిత క్విజ్, ఫజిల్స్ వంటి పోటీలను నిర్వహించి గెలిచిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులను అందించి వారి నైపుణ్యాలను అభినందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కొండా కృష్ణవేణి, ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గోని విజయవంతం చేశారు.

# శ్రీ చైతన్య లో గణిత దినోత్సవం

**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 21( భద్రాద్రి న్యూస్):-**



ఖమ్మం శ్రీ చైతన్య పాఠశాల యందు ఆదివారం సెలవు దృష్ట్యా శనివారం ఘనంగా శ్రీనివాస రామానుజన్ పుట్టినరోజు గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పిల్లలందరూ చక్కగా మ్యాథ్స్ ప్రాజెక్టను, వర్కింగ్ ప్రాజెక్టులను చక్కగా చేసి వాటి గురించి వివరించారు. శ్రీనివాస్ రామానుజన్ నెంబర్ 1729 విశిష్టతను, గణిత శాస్త్రములో ఆయన కృషిని క్లుప్తంగా ఉపాధ్యాయులు వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వ్యాసరచన పోటీలు,రంగవల్లులు, మ్యాథ్స్ క్విజ్ పోటీలు 1729 అనే నెంబర్ ను ఫార్మేషన్ విద్యార్థులతో నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ఇచ్చారు. అందరిని ఉత్సాహపరిచేల ఈ ప్రోగ్రాంను నిర్వహించుకున్నాం . కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం చేతన్ , కోఆర్డినేటర్ కృష్ణారావు ప్రైమరీ కోఆర్డినేటర్ పార్వతి,డీన్ సైదుబాబు, ఇన్చార్జి రేణుక,ఉపాధ్యాయ బృందం మానస ,రేఖ, శ్రీలత ,హరిక విద్యార్థులు పాల్గొన్నారు.

# పరిశ సీతారత్నం ట్రస్టు సేవలు అభినందనీయం



**ఖమ్మం ప్రతినిధి, డిసెంబరు 21 (భద్రాద్రి న్యూస్):-**

విద్యారంగ అభివృద్ధికి పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్టు అందిస్తున్న సేవలు అభినందనీయమని మండల విద్యాశాఖాధికారి ఎన్. దామోదర్ ప్రసాద్ తెలిపారు. శనివారం మండల పరిధిలోని అన్నారుగూడెం ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో పాఠశాలకు 15 కుర్చీలను హెచ్‌ఎంకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలకు, ఆరోగ్య కేంద్రాలకు చేయూతనందిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధితో పాటు చదువులో ప్రతిభ చూపుతున్న విద్యార్థులకు ఆర్థిక తోడ్పాటు నందిస్తున్నారని ఇది ఎంతో హర్షణీయమన్నారు. చేయూతనందుకున్న వారు ఉన్నత శిఖరాలను అధిరోహించిన తర్వాత తమ వంతుగా ఇతరులకు సహాయపడాలన్నారు. ఈ సందర్భంగా ట్రస్టు బాధ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు ప్రతినిధి మహంకాళి సరోజిని, ఉపాధ్యాయులు సిహెచ్ గిరిజారాణి, బి. శారదాదేవి, పి. సనత్ కుమార్, -ఎస్. రామారావు, ఎస్కె లాల్ సయ్యద్, డి. రత్నకుమారి, విద్యాధర్, ఇమ్మానియేల్ రాజు, గోపాలరావు, రామకృష్ణ స్వామి, మురళికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పర్పుల్ డిఎన్ఏ సొసైటీ ఆధ్వర్యంలో టై-బెల్ట్స్ పంపిణి

**ఖమ్మం ప్రతినిధి ,డిసెంబర్ 21( భద్రాద్రి న్యూస్):-**

ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేసే దిశగా సహాయ సహకారాలు అందిస్తామని తాము కూడా ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నామని ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న వారంతా ఉన్నత స్థానాల్లో ఉన్నారని పర్పుల్ డిఎన్ఏ సొసైటీ ఉపాధ్యక్షులు చౌడవరపు బద్రి నారాయణ కార్యదర్శి కవితా రాణి అన్నారు. స్థానిక గుట్ట బడి పాఠశాల యందు పనిచేస్తున్న పాఠశాల ఉపాధ్యాయులు పెనుగొండ ఉపేంద్రరావు అభ్యర్థన మేరకు 9000 రూపాయలు విలువచేసే టై బెల్ట్స్ పంపిణీ చేసే కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ వ్యవస్థాపక అధ్యక్షులు చిత్తలూరు శ్రీనివాసరావు డాక్టర్ నాగ సుధ గార్ల సహకారంతో కార్యక్రమాలు చేపడుతున్నామని టై -బెల్ట్స్ యూనిఫాంసు విద్యార్థుల్లో క్రమశిక్షణకు, సమానత్వానికి, ఏకాగ్రతకు సూచికగా పనిచేస్తాయని శ్రీనివాసరావు అమెరికాలో నివాసం ఉంటున్నప్పటికిని ఒకప్పుడు







వారు నివసించిన ప్రాంతంలోని పాఠశాలల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని, ప్రత్యేకించి గుట్ట బడి ప్రాథమిక పాఠశాలకు ఎంతో గుర్తుంచుకోదగిన చరిత్ర ఉన్నదని ఆ ప్రాధాన్యతను ఆ యొక్క గుర్తింపును కొనసాగించే విధంగా విద్యార్థినీ విద్యార్థులు చదువుల్లో బాగా రాణించాలని తద్వారా తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకుని రావాలని వారు కోరినారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ టై బెల్ట్స్ విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సాహకరంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్పుల్ డిఎన్ఏ సొసైటీ ప్రతినిధులు చౌడవరపు బద్రి నారాయణ, కవితా రాణి, మిట్టపల్లి భాస్కర్, పెనుగొండ ఉపేంద్రరావు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ దుర్గాభవాని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామడుగు శ్రీనివాసచారి ఉపాధ్యాయులు గంగవరపు గృహలక్ష్మి, బండారు పద్మజ, యాస కృష్ణకుమారి, సునీత, పుష్ప, వైష్ణవి పాల్గొనినారు.